బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

తూప్రాన్ పాలంలో రైతును ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్

తూప్రాన్ మండలం నర్సంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

-తూప్రాన్, నవంబర్ 5



ఉల్లితిమ్మాయిపల్లిలో బీడీ కార్మికులతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు

అనంతసాగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాయకులు నాయిని రాజ్‌గోపాల్, సొసైటీ చైర్మన్లు వంటరి కొండల్‌రెడ్డి,కమ్మరిరాములు, డైరెక్టర్లు అయిత రఘురాములు, అరిగె సత్యనారాయణ

చేగుంట, నవంబర్ 5 : దుబ్బాక బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచులు,స్థానికులు మండల ప్రజా ప్రతినిధులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చేగుంట మండల పరిధిలోని ఉల్లితిమ్మాయిపల్లి,అనంతసాగర్ తదితర గ్రామాల్లో ఆదివారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ మాజీ సొసైటీ చైర్మన్ కోమండ్ల నారాయణరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, సుభాశ్‌రెడ్డి, వైస్ చైర్మన్ పట్నం తానీషా, ఎంపీటీసీలు నవీన్, హోళియనాయక్,నాయకులు అంజిరెడ్డి,గాండ్ల నందము,బక్కి రమేశ్, వడ్డె పల్లి నర్సింహులు, ప్రశాంత్, బోండ్ల నార్సింహులు,బోనగిరి నర్సింహులు, నదీం, నల్ల నాగరాజు, పిష్ వెంకటితో పాటు పలువురు నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మోజార్టీ తో గెలిపించాలని కోరారు.

చేగుంట మండలం అనంతసాగర్‌లో దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో మహిళలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హోంమంత్రి వాహనం తనిఖీ

మనోహరాబాద్, నవంబర్ 5 : మనోహరాబాద్ మండలం కాళ్లకల్ చెక్‌పోస్ట్ వద్ద హైదరాబాద్ నుంచి కామారెడ్డి ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ వాహనాలను ఎస్సై కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీ చేశారు. వీరికి హోంమంత్రి, ఎంపీలు సహకరించి, తనిఖీల అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చేగుంట, నవంబర్ 5 : నార్సింగి మండలపరిధిలోని శేరిపల్లి గ్రామానికి చెందిన మ్యాకల రాములు అనార్యోంగతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి సర్పంచ్ మల్లేశం ఆదివారం రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ జమాల్‌పూరి రమేశ్, మ్యాకల శ్రీను, గజవెల్లి నాగరాజు, మ్యాకల గంగాధర్, యాదగిరి, మల్లేశం ఉన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

రేగోడ్, నవంబర్ 5 : మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఆదివారం పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురి నిందితులను అరెస్టు చేశారు. సీఐ జార్జ్ తెలిపిన వివరాల ప్రకారం.. సమాచారం మేరకు పోచారం గ్రామ శివారులో గట్టుపై పేకాట స్థావరంపై దాడి చేయగా, నిందితుల నుంచి రూ. 17,860 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నలుగురి నిందితులను అదుపులోకి తీసుకున్నామని, మిగతా ఇద్దరు పరారయ్యారని తెలిపారు. సునీల్ కుమార్, యాటకారి శేఖర్, ఇతర గ్రామాలకు చెంచిన వెంకన్న, ఎండీ ముబీన్, పరారీలో పల్లె వెంకట్, రవినాయక్ ఉన్నారని తెలిపారు.

దుర్గామాత ఆలయంలో హోమం

చేగుంట, నవంబర్ 4 : చేగుంట మండల పరిధిలోని చందాయిపేటలో దుర్గామాత ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలు చందాయిపేటలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని మొ క్కులు తీర్చుకున్నారు.



చందాయిపేటలో ఉత్సవాల్లో భాగంగా హోమం చేస్తున్న భక్తులు

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్‌లో బీజేపీ, కాంగ్రెస్ నేతల చేరిక

మనోహరాబాద్, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లింగం, కుమార్, యాదగిరి, స్వామి, ముత్యాలు, శ్రీనివాస్, నరేశ్, యాదగిరి, శ్రీకాంత్, ప్రవీణ్, కృష్ణ, ఎల్లయ్య, మల్లేశ్, స్వామి, మహేశ్‌గౌడ్, కనుకరాజు, నవీన్, అరుణ్, రమేశ్, సురేశ్, మల్లేశ్, శేఖర్, మైసయ్య, సురేశ్, సాయి, యాదగిరి, హేమంత్, కుమార్, భగవంత్‌లతో పాటు పలువురు ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కొత్తప్రభాకర్ త్వరగా కోలుకోవాలని చర్చిల్లో ప్రార్థనలు

చేగుంట మండలం వడియారం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్,జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు

చేగుంట, నవంబర్ 5 : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని చేగుంట నార్సింగి మండలలోని పలు చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి జరగడంతో సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని చేగుంట మండల పరిధిలోని వడియారంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి,సుభాష్‌రెడ్డి,వైస్ చైర్మన్ పట్నం తానీషా, వడ్డెపల్లి నర్సింహులు,బక్కి రమేశ్,జీవన్‌రెడ్డి ఉన్నారు. నార్సింగిలో చేసిన ప్రార్థనల్లో ఎంపీపీ చిందం సబీతరవీందర్,జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి,వైస్ ఎంపీపీ డి.సుజాతశంకర్, ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలరాం బాబు, ఆకుల మల్లేశంగౌడ్ తదితరులు ఉన్నారు.

బీజేపీకి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజీనామా

బీజేపీకి రాజీనామా చేసిన సురేందర్ నాయక్, రేణుక, సూర్య

చిన్నశంకరంపేట, నవంబర్ 5 : చిన్నశంకరంపేట మండలం టి.మాందాపూర్ గిరిజన తండాకు చెందిన కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేందర్ నాయక్ జంగరాయి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రేణుక సూర్య ఆదివారం బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీలో కష్టపడుతున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకనే ఆపార్టీకి రాజీనామా చేస్తున్నామని వారు తెలిపారు. ఏ పార్టీలోకి వెళ్లేది రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

చిన్నశంకరంపేట, నవంబర్ 5 : మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన భూపాల్ గత నెల 15న సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ విషయంపై భూపాల్ చిన్నశంకరంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ యాప్ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకొని ఆదివారం ఎస్సై నారాయణ భూపాల్‌కు అందజేశారు.